# అభివృద్ధిలో మనమే రోల్‌మోడల్

మంత్రి సబితారెడ్డి

కందుకూరు: నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బంజరుగడ్డ తండాలో ఎమ్మెల్యే నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం పెద్దమ్మ తండాలో రూ. 20 లక్షలతో జీపీ భవన నిర్మాణానికి, జెడ్పీ నిధులు రూ.10 లక్షలతో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులకు జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్ నిరంతర కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతిపాండు, జెడ్పీటీసీ జంగారెడ్డి, సర్పంచ్ సుమన్‌నాయక్, ఎంపీటీసీ రాజమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్తలను ఆదుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్**

మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోపాల్‌దాస్ నరసింహా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అతనికి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా కింద రూ. 2 లక్షల విలువ చేసే చెక్కును గురువారం మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి మృతుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యత్వం ఉండి ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యకర్తలను ఆదుకునే పార్టీ ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీ జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం జయేందర్, నాయకులు ఏ అంజయ్యగౌడ్, ఏ పాండుగౌడ్, ఏ దామోదర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బంజరుగడ్డ తండాలో వాటర్ ట్యాంకును ప్రారంభిస్తున్న మంత్రి సబిత, జెడ్పీ చైర్‌పర్సన్ అనిత

**తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

మహేశ్వరం: గిరిజన తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగడ్డ తండా, పడమటి తండా, రామచంద్ర గూడ, చిన్న తూఫ్ర, పెద్దమ్మ తండా గ్రామాల్లో రూ. 5కోట్ల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గిరిజన తండాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్లు, గ్రామాలకు కలిపే లింకు రోడ్లు,ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. పల్లె ప్రగతితో గ్రామాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునితా నాయక్, ఉప్పుగడ్డ తండా, పడమటి తండా, రామచంద్రగూడ, చిన్న తూఫ్ర, పెద్దమ్మ తండాల సర్పంచ్‌లు నేజీరెడ్యా నాయక్, అనితా నాయక్, శివి నాయక్, కొండ రఘుపతి గౌడ్, నీలా మోహన్ నాయక్, ఎంపీటీసీలు అనితా, స్వప్న, పీఏసీఎస్ చైర్మన్ పాండుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్ పాల్గొన్నారు.

## వార్డు కార్యాలయాల ఏర్పాటు అభినందనీయం

హుడాకాంప్లెక్స్: కాలనీల్లో సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ సూచించారు. శనివారం ఆయన వార్డు కార్యాలయాన్ని సందర్శించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో సమస్యకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన పని లేదని, అన్ని రకాల పౌర సేవలు వార్డు కార్యాలయంలోనే పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు.

## సహకార సంఘాలను బలోపేతం చేద్దాం

కందుకూరు: సహకార సంఘాల బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలని జిల్లా సహకార శాఖ అధికారి ధాత్రిదేవి కోరారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. అనంతరం సొసైటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా 722 మందికి రైతులకు దీర్ఘకాలిక రుణాలు రూ. 16.60 కోట్లు, 2,029 మందికి పంట రుణాల కింద రూ. 12.07 కోట్లు అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సీఈఓ ఎస్.యాదగిరిరెడ్డి, రికవరీ ఆఫీసర్ అక్షిత్, ఏసీఈఓ డి.రాములు, సిబ్బంది పర్వతాలు, కీర్తి, బి.ఆంజనేయులు, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.



ధాత్రిదేవికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్ శేఖర్‌రెడ్డి

## క్లుప్తంగా

### నేడు మంత్రి సబిత పర్యటన

కందుకూరు: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ముచ్చర్లలో ఆదివారం నిర్వహించనున్న మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి మంత్రి సబితారెడ్డి హాజరుకానున్నట్లు జెడ్పీటీసీ జంగారెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని, అనంతరం కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారిని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

### నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తుక్కుగూడ: మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు, సర్దార్‌నగర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి సబితారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ ఉదయం 11-30 గంటలకు పార్కు పనులకు, మధ్యాహ్నం సర్దార్‌నగర్‌లో సైడ్ లైటింగ్, సీసీ రోడ్డు, శాలివాహన సంఘం కమ్యూనిటీ భవనం, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపనలు, ఎల్లమ్మ ఆలయం సైడ్ లైటింగ్ తదితర పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది హాజరుకావాలని ఆయన కోరారు.

### సీసీ రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత తదితరులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లో సాయి బాలాజీ హోమ్స్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న సీసీ రోడ్డు పనులను శనివారం మేయర్ చిగురింత పారిజాత పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ఈ కాలనీలో 90 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

### పేద విద్యార్థిని చదువునకు చేయూత




పాఠశాల నిర్వాహకులకు బాలిక ఫీజు చెల్లిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

మీర్‌పేట: పేద విద్యార్థిని చదువుకు అయ్యే పూర్తి ఖర్చును చెల్లించేందుకు బీజేపీ రంగారెడ్డి జిల్లా మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్‌రెడ్డి ముందుకొచ్చారు. మీర్‌పేట గాయత్రినగర్‌కు చెందిన సురేందర్ రావు నెల రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఆయన ఇద్దరు కుమార్తెలు చదువు ఆపేయాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న వెంకటేశ్వర్‌రెడ్డి ఇద్దరిలో ఒక విద్యార్థిని ఎస్ కావ్యకు చదువు చెప్పించేందుకు ముందుకు వచ్చారు. ఓ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. 9వ తరగతికి రూ. 40 వేల ఫీజు ఉండగా, రూ. 23వేలకు మాట్లాడి శనివారం తన వీటీ రాయల్ ఫౌండేషన్ తరపున ఫీజు డబ్బు చెల్లించారు. వచ్చే సంవత్సరం కూడా ఫీజు చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు.

### కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజారుల్లో కూరగాయల ధరలు (కిలో.. రూపాయల్లో) టమాట 39, వంకాయ 33, బెండ 40, పచ్చి మిర్చి 85, కాకర 45, బీర 35, క్యాబేజి 15, ఫ్రెంచిబీన్స్ 75-105, క్యారెట్ 50, దొండ 25-28, చిక్కుడు 85, గోకర 45, బీట్‌రూట్ 34, క్యాప్సికం 70, ఆలు 20, దోస 18, సొర 11, పొట్ల 13, ఉల్లి 19, చామగడ్డ 35. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

### శుభాకాంక్షలు



అలీకి బొకే అందజేస్తున్న ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన అలీకి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి శనివారం పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, శేఖర్‌ముదిరాజ్, పగడాల శ్రీశైలం, హరి, శ్రీధర్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, శ్రావణ్, జహంగీర్, విజయ్, అనుదీప్, మాచర్ల వరుణ్, ప్రభు, కలిధ్ భాయ్, శివ, విప్లవ్, వేణు, పాండు, నగేష్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం



వార్షికోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న పాఠశాల యాజమాన్యం

బడంగ్‌పేట్: అల్మాల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బ్రిగేడియన్ ఏఎస్. నేగి, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్ మరియు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య, అకడమిక్ డైరెక్టర్ డా. టీ సుధ బోయినపల్లి తదితరులు హాజరయ్యారు. వార్షికోత్సవ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు ఎంతో దోహద పడతాయని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో, ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేణు చక్రవర్తి, ప్రిన్సిపాల్ సునీర్ నగీ, వైస్ ప్రిన్సిపాల్ విద్యారావు, సుజన్ జాన్, శిరిన్, మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

తుర్కయంజాల్: బీజేపీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మాదు శ్రీకాంత్‌రెడ్డిపై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన గాయపడిన శ్రీకాంత్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. స్థానికంగా ఉండే కొందరు నాయకులు భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలపై శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నందునే దాడికి పాల్పడ్డారన్నారు. స్థానిక సమస్యలపై పోరాటం చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి స్థానికేతరుడనే కారణంతోనే తలపై ఇటుకతో దాడి చేశారని ఆరోపించారు. ఆయన వెంట వనపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోసుపల్లి ప్రతాప్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేష్, నియోజకవర్గ కన్వీనర్ యాదగిరిరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు తూళ్ల నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డంకిగా ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగారెడ్డి

తుర్కయంజాల్: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తుర్కయంజాల్ మున్సిపల్ అభివృద్ధికి అడ్డంకిగా మారారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. రాగన్నగూడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ.. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ పాలకవర్గాన్ని పక్కకు పెట్టి తన పదవిని అడ్డుగా పెట్టుకుని అధికారులను చేతుల్లో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నాడన్నారు. కౌన్సిలర్ పేర్లు లేకుండా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించడం సరికాదన్నారు. మున్సిపల్ పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను హెచ్ఎండీఏ వేలం వేసి కోట్ల రూపాయలను ఆర్జించిందన్నారు. అనువైన ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అమ్ముకుని, నాలాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని విమర్శించారు. భూముల అమ్మకం. ఇంటి నిర్మాణ అనుమతుల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న తిరిగి అది మున్సిపాలిటీకి చేరడం లేదన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఎందుకు ఆ నిధులను తీసుకురాలేకపోతున్నాడన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చకు రావాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరాడు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ సునీల్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కౌన్సిలర్లు మంగమ్మ, బాలరాజు, ధన్‌రాజ్, నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, దర్శన్, ఎండీ గౌస్‌పాషా, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**రాజీనామా అంశంపై సమాధానం దాటవేత**

మున్సిపాలిటీ అంశంపైన మీరు మాట్లాడుతున్నప్పుడు మీ వెంట చైర్‌పర్సన్, మెజార్టీ కౌన్సిలర్లు ఎందుకు లేరని మీడియా ప్రశ్నించగా ఆయన సమాధానం దాటవేశారు. చైర్‌పర్సన్ పదవి మార్పు విషయంలో మల్‌రెడ్డి అనురాధ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి నేటికి ఎందుకు ఆ విషయాన్ని ప్రస్తావించడం లేదని అడగ్గా ఆ విషయం చైర్ ప్రర్సన్‌నే అడగాలని బదులిచ్చారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్: గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం బంజారా కాలనీలో నిర్వహించిన గిరిజనోత్సవాలలో ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో గిరిజనుల జీవితాలల్లో వెలుగులు నింపేందుకు తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చారని, ఒక్కో పంచాయితీ భవనం నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు, ఆదివాసులకు పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయించారని తెలిపారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతం పెంచి వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మారుతీ దివాకర్, మాజీ కార్పొరేటర్ సామతిరుమల్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, నక్క రవిందర్‌గౌడ్, భాస్కర్‌సాగర్, గుడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న అపార్ట్‌మెంట్ కల్చర్

**ఉపాధి అవకాశాలు, పర్యాటక ప్రాంతాలు ఉండడమే కారణం**

తుక్కుగూడ: మధ్య తరగతి, సంపన్న వర్గాల ప్రజలకు అపార్ట్‌మెంట్ కల్చర్‌పై ఆసక్తి నానాటికి పెరుగుతోంది. ఇప్పటి వరకు జనం వ్యక్తిగత గృహాలకే పరిమితం కాగా రెండేళ్లుగా భూముల ధరలకు రెక్కల రావడంతో అపార్ట్‌మెంట్ వైపు మొగ్గు చూపుతున్నారు. తుక్కుగూడ మున్సిపల్ పరిధిలో నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు, శ్రీశైలం జాతీయ రహదారి, ఆర్‌జీఐ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు రోడ్డు సదుపాయం ఉండడం, అలాగే ఉపాధి కోసం హార్డ్ వేర్ పార్కు, ఈ-సిటీ, మంఖాల్ పారిశ్రామిక వాడ, ఆర్‌సీఐ, టీసీఎస్, పర్యాటక కేంద్రం వండర్ లా ఉన్నాయి. ఈ ప్రాంతంలో పలు రకాల మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు ఉండడంతో అపార్ట్‌మెంట్ నిర్మాణాలు ఊపందుకున్నాయి.

**ఇతర రాష్ట్రాల నుంచి వలసలు**

మున్సిపల్ పరిధిలోని ఉపాధి కోసం అనేక పరిశ్రమలు ఉండడంతో ఒడిశా, బీహార్, జార్ఖండ్, హర్యానా, యూపీ, ఏపీ ఇలా అనేక రాష్ట్రాల నుంచి వలసలు పెరిగాయి. దీంతో తుక్కుగూడ, రావిర్యాల, మంఖాల్, ఇమామ్‌గూడ ప్రాంతాల్లో ఇల్లు అద్దెకు దొరకడం కష్టంగా మారింది. నిర్మాణ ప్రయాస తగ్గించుకోవడంతో పాటు, సొంతింటి కల నెరవేర్చుకోవడానికి అపార్ట్‌మెంట్‌పై ఆసక్తి చూపుతున్నారు. రావిర్యాలలో ఆదాఖాన్ ఇంటర్‌నేషనల్ పబ్లిక్ స్కూల్ ఉండడంతో హైదరాబాద్ సమీప ప్రాంతంలోని వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు చాలా మంది ఇక్కడి స్కూళ్లలో చదువుకుంటున్నారు. దీంతో చాలా మంది ఈ పరిసర ప్రాంతంలో నివాసం ఉంటున్నారు.

**ఊపందుకున్న నిర్మాణాలు**

మున్సిపల్ కేంద్రంలో ఇప్పటి వరకు చాలా తక్కువ సంఖ్యలో అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. రెండేళ్ల నుంచి పదుల సంఖ్యలో అపార్ట్‌మెంట్‌లో నిర్మాణం జరుగుతున్నాయి. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో కొన్ని అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే చాలా అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం హెచ్ఎండీఏ, రెరా నుంచి అనుమతులు పొందినట్లు సమాచారం. రాష్ట్ర రాజధానిలో ఉన్న కల్చర్, క్రమంగా శివారు ప్రాంతాలకు కూడా పాకుతోంది.



రావిర్యాల ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నిర్మించిన ఓ అపార్ట్‌మెంట్

**అపార్ట్‌మెంట్లు పెరుగుతున్నాయి**

మున్సిపల్ పరిధిలో ఇప్పటి వరకు అపార్ట్‌మెంట్ల కల్చర్ లేదు. రెండేళ్ల నుంచి అపార్ట్‌మెంట్ల నిర్మాణాల సంఖ్య పెరిగింది. ఈ ప్రాంతంలో ప్రజల నివాసం కోసం ఉపాధి, రవాణా సౌకర్యాలు ఉన్నాయి. దీంతో అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి.

– రవీందర్ నాయక్, రియల్టర్, తుక్కుగూడ

### ఆధార్ సెంటర్ ఏర్పాటుకు వినతి

ఆమనగల్లు: పట్టణంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ హరీశ్‌ను కోరారు. పట్టణంలో నిర్వహించిన గిరిజన భవన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హరీశ్‌ను మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ దివ్య, రాధమ్మ, సోని, నాయకులు శ్రీకాంత్‌సింగ్, బైకని శ్రీశైలంయాదవ్‌లు కలిసి ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆమనగల్లు పట్టణంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఆధార్ సెంటర్ కోసం 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని వారు వివరించారు.

### ఉన్నత చదువులకు ‘ఉప్పల’ చేయూత

కడ్తాల్: పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఉప్పల ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతనిస్తోందని చైర్మన్ వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన హజీరాబేగం కూతురు అమ్రిన్ సుల్తానా ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారాయి. విద్యార్థిని మేనమామ కలీం ట్రస్ట్ చైర్మన్‌ను కలిసి సమస్యను వివరించారు. దీంతో స్పందించిన వెంకటేశ్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి రూ.15 వేల ఫీజు చెల్లించారు.ఈ సంద్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, నాయకులు ఆంజనేయులుగౌడ్, సాయి, తిరుపతినాయక్, శంకర్, గోపాల్, వినోద్, శ్రీను ఉన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు: మండల పరిధిలోని మంగళపల్లి పరిధిలోని చెన్న కేశవ కాలనీకి చెందిన బాలయ్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ నర్సింహారెడ్డి శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎర్రవోలు శ్రీనివాస్ తదితరులున్నారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు.

## బీటీ రోడ్డు నిర్మాణంపై హర్షం

పహాడీషరీఫ్: ముస్లిం మైనార్టీ బస్తీల రూపు రేఖలు మారుస్తున్న ఘనత మంత్రి సబితారెడ్డికే దక్కుతుందని 22వ వార్డు కౌన్సిలర్ సవూద్ అవల్గీ అన్నారు. షాహిన్‌నగర్‌లోని నహదీ హోటల్ నుంచి వాదే ముస్తఫా ఝుంఝుం హోటల్ వరకు ప్రారంభమైన బీటీ రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసం నడవడానికి కూడా వీలులేకుండా రోడ్లపై నిత్యం మురుగు పారుతున్న ఈ రహదారికి మోక్షం లభించడం సంతోషకరమన్నారు. ఇప్పటికే డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తవ్వగా, తాజాగా వేస్తున్న బీటీ రోడ్డుతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తొలగిపోనున్నాయన్నారు. స్థానికంగానే 20 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ అఫ్జల్, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను అరెస్టు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాబు మాదిగ

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాబు మాదిగ

మహేశ్వరం: కుల వివక్షత పాటించి ఉప సర్పంచ్‌ను అవమానించిన పోరండ్ల సర్పంచ్ దంపతులు శకుంతల, మహేందర్‌రెడ్డిలను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాబు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం వత్తుల రఘుపతి కాంప్లెక్స్‌లో సీపీఎం మండల కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన దళిత ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 14న పోరండ్ల గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా సర్పంచ్ ఎం.శకుంతల రెడ్డి ఆమె భర్త మహేందర్‌రెడ్డి దళిత ఉప సర్పంచ్ పెంజర్ల మల్లేష్‌ని ఆలయం నుంచి బయటకు వెళ్లిపోవాలని కులం పేరుతో దూషిస్తూ అవమానించారన్నారు. దాతల సహకారంతో ఆలయం నిర్మాణం చేస్తే సర్పంచ్ భర్త మహేందర్‌రెడ్డి తానే సొంతంగా నిర్మాణం చేశారని వ్యవహరిస్తున్నారని అన్నారు. కలెక్టర్ స్పందించి సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, కృష్ణయ్య, పాండు ముదిరాజ్, జగన్, జంగయ్య, శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య, నవీన్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, రమేష్, బీజేపీ నాయకులు నర్సింహా గౌడ్, రవి, దేవేందర్, శీను, కార్తీక్, మహేందర్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ‘సర్వ్’ సేవలు అభినందనీయం

సర్పంచ్ సుగుణ

కడ్తాల్: దివ్యాంగుల పునరావాసానికి, వారి సంక్షేమాభివృద్ధికి సర్వ్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ సుగుణ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎక్వాయిపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్వ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ చేశారు. గ్రామంలోని 30 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అవసరమైన విద్యా, వైద్య, ఆర్థిక, సామాజిక అవసరాలను గుర్తించి వారి సంక్షేమం కోసం సర్వ్ సంస్థ కృషి చేయడం ప్రశంసనీయమన్నారు. సంస్థ అధ్యక్షురాలు మీనాక్షి, ఎంపీటీసీ ఉమావతి, దివ్యాంగుల సంఘం గ్రామ అధ్యక్షుడు శంకరయ్య, వార్డు సభ్యులు చంద్రయ్య, శాంతయ్య, శ్రీనివాస్, శివ, మల్లయ్య, జైపాల్, సంస్థ సిబ్బంది ధనలక్ష్మి, సార, వసంత, శ్రీనివాస్, ఆర్టీసీ బస్సు పాసుల ఇన్‌చార్జి శ్రీరాములు పాల్గొన్నారు.